https://vijayamdaily.com
విజయం
పేజీలు : 6
అక్షర సమరానికి నాంది..
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
సోమవారం / డిసెంబర్ 12 / 2022
https://vijayamdaily.com

# భద్రాద్రిలో వైభవంగా
# ముక్కోటి ఉత్సవాలు

- ముక్కోటికి ముందస్తు ఏర్పాట్లు.. భద్రాద్రి రామయ్య సన్నిధిలో ఉత్సవాలు
- వేడుకల కర పత్రాలను ఆవిష్కరించిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్
- ఉత్సవాలకు మంత్రిని సాదరంగా ఆహ్వానించిన ఆలయ అధికారులు, వేద పండితులు



**(ఖమ్మంప్రతినిధి-విజయం న్యూస్):** భద్రగిరిలో భక్త కోటి కనులారా తిలకించే ముక్కోటి ఉత్సవాలను ఈ సారి వైభవోపేతంగా జరిపించేందుకు జిల్లా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సూచనల మేరకు జిల్లా కలెక్టర్, అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. శ్రీరామనవమి ఉత్సవాలను విజయవంతం చేసినట్లుగానే ముక్కోటి ఉత్సవాలనూ సక్సెస్ చేసేందుకు ప్రత్యేక దృష్టి సారించారు. కరోనా తర్వాత తొలిసారిగా భక్తులను అనుమతించేలా ముక్కోటి ఏర్పాట్లు చేస్తున్నారు.

ముక్కోటి ఉత్సవాన్ని భక్తుల జనసందోహం నడుమ నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతోంది. డిసెంబర్ 1 నుంచే ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానంలో దర్శనం టికెట్ల విక్రయాలను ప్రారంభించగా జనవరి 1 తెప్పోత్సవం, 2న వైకుంఠ కాదశి, ఉత్తర ద్వార దర్శనం. గోదావరి నదిలో స్నానాలు చేసేందుకు వచ్చే భక్తులకు సమస్యలు తలెత్తకుండా బారికేడ్స్ ఏర్పాటు చేస్తున్నారు. గోదావరి వంతెన పక్కన, కాలేజీ మైదానం వద్ద పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేస్తున్నారు. గతంలో నదిలో నీరు లేకపోవడం, కరోనా వల్ల పూజా కార్యక్రమాలు ఆలయం వరకే పరిమిత మయ్యాయి. కానీ ఈ సారి తెప్పోత్సవంలో స్వామివారు హంస వాహనంపై విహరించేందుకు ఇరిగేషన్ అధికారులు ఏర్పాట్లు చేశారు. ఎక్కడ సమస్యలు ఎదురైనా పరిష్కరించేలా కొత్తగూడెం కలెక్టరేట్, భద్రాచలం సబ్ కలెక్టరేట్‌లలో కంట్రోల్ రూంలు ఏర్పాటు చేస్తున్నారు. లాంచీపైకి వీఐపీలు పరిమిత సంఖ్యలోనే ఎక్కేలా చర్యలు తీసుకోనున్నారు. కరకట్ట సుందరీకరణతోపాటు

- మిగతా 3లో



# అర్హులైన జర్నలిస్టులకు
# ఇళ్ల స్థలాలు

- టీయూడబ్ల్యూజే పాలేరు డివిజన్ మహాసభల్లో పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి
- పాలేరు డివిజన్ నూతన కమిటీ ఎన్నిక

**(కూసుమంచి-విజయంన్యూస్):** అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు ఇప్పిస్తానని, అందుకోసం కట్టుబడి ఉన్నానని పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం యోగానందం ఫంక్షన్ హాలులో టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ అధ్యక్షతన జరిగిన టియుడబ్ల్యూజే పాలేరు డివిజన్ మహాసభల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. గత దశాబ్దాలుగా పత్రిక రంగంలో పనిచేస్తున్న అనేకమంది జర్నలిస్టులు సొంత ఇల్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు అందుకే అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు ఇచ్చే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. సొంత స్థలం ఉండి ఇల్లు నిర్మించుకోవాలనుకునేవారికి ప్రభుత్వం నుంచి రు. 3లక్షల సహాయాన్ని అందజేస్తానని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమైందని, తెలంగాణ కోసం టీజేఎఫ్ కొట్లాడిందని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు హెల్త్ కార్డులు ఇస్తుందని, ఏ రాష్ట్రంలో లేని అక్రిడేషన్ కార్డులు తెలంగాణ రాష్ట్రంలో ఉన్నాయని వివరించారు. ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉందని అందులో భాగంగా జర్నలిస్టులందరికీ హెల్త్

- మిగతా 3లో

# కక్ష్యపూరితంగానే నేతలపై
# ఐటీ,సీబీఐ దాడులు

- సిబిఐ విచారణలో కవితపై దాగి ఉన్న కుట్రః
- బహిరంగా విచారణ చేసే ధైర్యం ఉందా..?
- నిసిగ్గుగా ఉన్న బండి సంజయ్ వ్యాఖ్యలు
- విలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో కక్ష్యపూరతమైన దాడులు జరుగుతున్నాయని, ఇలాంటి విచారణ వెనక కుట్ర దాగి ఉందని సిబిఐ విచారణ చేస్తున్నట్లుగా లేదని విచారణ నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివ రావు డిమాండ్ చేశారు. ఆదివారం ఖమ్మం గిరిప్రసాద్ భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శాసన సభ్యుల కొనుగోలు అంశం విఫలమైన తర్వాత బిజెపి ఈడి, సిబిఐ విచారణను తీవ్రతరం చేసిందన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి



రాజకీయ స్వార్థం కోసం చేసే ఐటీ, సీబీఐ దాడులను ఎట్టిపరిస్థితుల్లో తెలంగాణ కు రాకుండా అడ్డుకుంటామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. శాసన మండలి సభ్యురాలు కవితపై సిబిఐ

సంజయ్ వ్యాఖ్యలు నిసిగ్గుగా ఉన్నాయన్నారు. బిఆర్ఎస్లో ఉంటే పూనితం అయినట్లుగా ఉందని ప్రతిపక్ష నేతలను బెదిరించి బిజెపిలోకి వలసలను ప్రోత్సహిస్తున్నట్లుగా బిజెపి

- మిగతా 3లో







# ఎంపీ నామ విస్తృత పర్యటన

## పరామర్శలు - ఆశీర్వాదాలు

**ఖమ్మం, డిసెంబర్ 11:** బీఆర్ ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఆదివారం ఖమ్మం నగరం, రఘునాధపాలెం, వైరా మండలంలో విస్తృతంగా పర్యటించి,పలు కుటుంబాలను పరామర్శించి, మరికొన్ని చోట్ల నూతన వధువరులను ఆశీర్వదించారు.ఖమ్మంలో

కౌటూరి దుర్గా ప్రసాద్ కుటుంబం సభ్యులను, పక్షవాత%శీ%తో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఏటుకూరి వెంకటేశ్వరరావు ను, గుండె ఆపరేషన్ చేయించుకున్న వెంకటేశ్వర్లు ను, వ్యవసాయ అధికారిణి విజయనిర్మలను పరామర్శించారు. ఇంకా న్యూ ఇరా విద్యా సంస్థల చైర్మన్ రమణారావు గారి తండ్రి ఇంజ%శీ% సీతారామయ్య గారు ఇ టీవల చనిపోయారు. వారి కుటుంబ సభ్యులను,బాలాజీనగర్లో ప్రమాదంలో గాయపడ్డ శంకర్ నాయక్ కుటుంబాన్ని పాండురంగాపురం లో కేతినేని శ్రీనివాసరావు, బోల్ల భాగ్యమ్మ , దుద్దుకూరి వెంకటేశ్వరరావు ,అయితం సత్యం కుటుంబాలను పరామర్శించారు.అనంతరం న్యాయవాది పోట్ల మాధవరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా నామ మృతుల చిత్ర పటాలకు పూలమాల వేసి, నివాళులు తెలిపారు.

### నూతన వధూవరులకు ఆశీర్వాదాలు

అలాగే ఖిల్లా లోపల మహ్మద్ అంజద్ కుమార్తె వివాహం సందర్భంగా నూతన వధూవరులను, కరుణ గిరిలో రామ శ్రీను మేన కోడలు వివాహం సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు.నెహ్రూ నగర్ లో దుంపల రవికుమార్ గారి చెల్లెలు వివాహం సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమాల్లో పార్టీ మైనార్టీ నాయకులు నాయకులు ఖమర్, అంజాద్, మహ్మద్ సౌకత్ ఆలీ, కరీం, జావేద్, స్థానిక కౌన్సిలర్లు పాలేపు విజయ లక్ష్మి, బుడిగం శ్రీనివాస్, మిక్కిలినేని మంజుల నరేంద్ర,అయితం వెంకటేశ్వరరావు, చిరుమామిళ్ల రాము, మంకెన అజయ్ కుమార్, నాగులమీరా, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులతో పాటు రంగిశెట్టి కోటేశ్వరరావు, యం. జయకర్, చిత్తారు సింహాద్రి యాదవ్, తన్నీరు రవి కుమార్,జి. మాధవరావు, పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

### వాకర్స్ ట్రాక్ ప్రారంభం

ఖమ్మంలోని పెవిలియన్ గ్రౌండ్లో ఎంపీ నామ నాగేశ్వరరావుకు సంబంధించిన ఎంపీ ల్యాడ్స్ నిధులు 3 లక్షల తో నిర్మించిన వాకింగ్ ట్రాక్, పైపులైన్, పంపు ను ఆదివారం ఎంపీ నామ ప్రారంభించారు. ఈ సందర్భంగా నామ వాకర్స్ అసోసియేషన్, షటిల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని వారితో కలసి కొద్ది సేపు షటిల్ ఆడారు. అనంతరం వాకర్స్ తో కలసి వాకింగ్ చేసి, వారి సమస్యలు విన్నారు. కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, పార్టీ నాయకులు దండా పుల్లయ్య, కౌన్సిలర్లు పాలేపు విజయలక్ష్మి బుడిగం శ్రీనివాస్, వాకర్స్, షటిల్ అసిసియేషన్ ల నాయకులు కోటయ్య, ఏకాంబరం, ముత్తయ్య , దామోదర్ రెడ్డి సుదర్శన్ రవి, రోధ విక్టర్, శేఖర్, శ్యామ్ , , వెంకట్ , వెంకటేశ్వర్లు సాంబశివరావు బిక్షం తదితరులతో పాటు వాకర్స్ అసిసియేషన్ పాత, కొత్త కమిటీల నాయకులు పాల్గొన్నారు.


### కొండబాలకు ఎంపీ నామ పరామర్శ

వైరా మండలం కొండకొడిమ గ్రామంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు గారి సతీమణి కొండబాల రాజేశ్వరమ్మ గారు ఇటీవల మృతి చెందారు.బీఆర్ ఎస్ లోక్ సభా పక్ష నేత ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఆదివారం ఎమ్మెల్యే రాములు నాయక్ తో పాటు స్థానిక నాయకులతో కలసి కొండబాల కుటుంబ సభ్యులను పరామర్శించారు రాజేశ్వరమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి, శ్రద్ధాంజలి ఘటించి, నివాళులు అర్పించారు..కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.ఈ ఘటనను తట్టుకునే మనోధైర్యాన్ని కుటుంబ సభ్యులకు ప్రసాదించాలని దైవాన్ని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో కొండబాల కోటేశ్వరరావు , బాణాల వెంకటేశ్వరరావు, బొర్రా రాజశేఖర్, సూదగాని జైపాల్,నంబూరి కనకదుర్గ, వేల్పుల పావని, జేపీ రత్నం,దూళిపాల నాగేశ్వరరావు, కట్టా కృష్ణార్జునరావు, వనమా విశ్వేశ్వరరావు, పోట్ల శ్రీనివాసరావు, పసుపులేటి మోహనరావు, మచ్చా బుజ్జి, లాల్ అహ్మద్, తాతా రంగారావు, పాసంగులపాటి శ్రీనివాసరావు, పొగుల శ్రీనివాసరావు, కొలిపాక వెంకటేశ్వర్లు, చల్లగుండ్ల రమేష్, అయితం వెంకటేశ్వరరావు, కోటా ఏలీషా, కోటిరెడ్డి, చిత్తారు సింహాద్రి యాదవ్,తన్నీరు రవికుమార్, పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.


### కేసీఆర్ నాయకత్వమే దేశానికి దిక్కు : నామ

మన నాయకుడు కేసీఆర్ నాయకత్వంలో మనమంతా ముందుకు సాగాలని కేసీఆర్ నాయకత్వమే దేశానికి శరణ్యమని బీఆర్ ఎస్ లోక్ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. బీఆర్ఎస్ దిశ నిర్దేశకత్వంలో దేశానికి తెలంగాణా మోడల్ అభివృద్ధి కావాలంటే కేసీఆర్ కు అండగా ఉండి, మళ్లీ గెలిపించుకోవాలన్నారు. వైరా ఎమ్మెల్యే రాములు నాయక్ ఎమ్మెల్యేగా గెలిచి నాలుగు ఏళ్ళు అయిన సందర్భంగా వైరా క్యాంప్ కార్యాలయంలో ఎంపీ నామ నాగేశ్వరరావు సమక్షంలో ఆదివారం ఘనంగా ఎమ్మెల్యే ని ,ఎంపీ నామ ను సన్మానించారు.ఈ సందర్భంగా నామ మాట్లాడారు.కేక్ కట్ చేసి, ఎమ్మెల్యే కి తినిపించారు. ఈ కార్యక్రమంలో బాణాల వెంకటేశ్వరరావు, బొర్రా రాజశేఖర్, జైపాల్, నంబూరి కనకదుర్గ, పావని, ధర్న రాజశేఖర్, స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.















భద్రాద్రిలో వైభవంగా

# ముక్కోటి ఉత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)
విద్యుదీకరణ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు.
భద్రాచలం శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి సన్నిధిలో డిసెంబర్ 23 నుంచి జనవరి 12 వరకు జరిగే వైకుంఠ ఏకాదశి ప్రయుక్త అధ్యయనోత్సవాలతో పాటుగా జనవరి 1, 2వ తేదీల్లో జరగబోయే ముఖ్య ఘట్టమైన తెప్పోత్సవం, ఉత్తరద్వార దర్శన వేడుకలకు రాములోరి దివ్యక్షేత్రం అంగరంగ వైభవంగా ముస్తాబవుతోంది. ముక్కోటి సందర్భంగా జరిగే వేడుకలకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హైదరాబాద్ లోని మంత్రుల నివాస సముదాయం వద్ద ఆలయ అధికారులు, వేద పండితులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. అనంతరం వేడుకల కర పత్రాలను మంత్రి పువ్వాడ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బి. శివాజీ నాయక్, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

**భద్రాద్రిలో వైభవంగా ముక్కోటి ఉత్సవాలు: మంత్రి పువ్వాడ**

రెండేళ్ల తర్వాత భక్తుల మధ్య ముక్కోటి ఉత్సవం వైభవంగా జరుపుకునేందుకు అధికారులు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నారని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఎక్కడా సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లు చేయబోతున్నామని శ్రీరామనవమిని కూడా టీం వర్క్‌తో పక్కాగా నిర్వహించుకొని సక్సెస్ అయ్యామని ముక్కోటి ఉత్సవాన్ని కూడా ఇదే తరహాలో జరుపుతామన్నారు.

కక్ష్యపూరితంగానే

# నేతలపై ఐటీ,సీబీఐ దాడులు

(మొదటి పేజీ తరువాయి)
చర్యలు ఉన్నాయన్నారు. బిఆర్ఎస్ ఉన్న వారిని భయభ్రాంతులకు గురి చేస్తూ బిజెపిలోకి చేర్చుకునే ప్రయత్నాలు చేస్తున్నట్లుగా వారి వ్యవహారశైలి ఉందన్నారు. సిబిఐ రావాలంటే రాష్ట్ర అనుమతి తీసుకోవాల్సి ఉందన్నారు. అనుమతి తీసుకోకుండానే ఎలా విచారణ చేస్తారని కూనంనేని ప్రశ్నించారు. దేశ వ్యాప్తంగా అన్ని రాజ్యాంగ సంస్థలను కేంద్రం నిర్వీర్యం చేస్తుందన్నారు. బిజెపికి చెందిన వారి మీద ఇప్పటి వరకు ఈడి దాడులు ఎంత మందిపై చేశారని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే వారిపై దాడులకు పూనుకుంటుం దన్నారు. గుజరాత్లో ఆమ్ ఆద్మీ, ఎంఐఎంలను అడ్డుపెట్టుకుని ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచారని ఎద్దేవా చేశారు. బిజెపి పతనం దేశ వ్యాప్తంగా ప్రారంభమైందన్నారు. బిఆర్ఎస్కు చెందిన వారిని బిజెపిలోకి రమ్మని బెదిరించడం వారికి వెన్నతో పెట్టిన విద్యగా ఉందన్నారు. ఇటీవల జరిగిన ఢిల్లీ కార్పొరేషన్ ఎన్నికలు, హిమాచల్ ప్రదేశ్లో పాటు వివిధ ఉప ఎన్నికల్లో బిజెపికి పలు చోట్ల పరాభవం ఎదురైందని దీంతో వారి పతనం కూడా ప్రారంభమైందన్నారు. హిమాచల్ ప్రదేశ్లో కాంగ్రెస్ నుంచి గెలిచిన ఎంఎల్ఎలను దాచుకునే పరిస్థితికి బిజెపి దిగజారిందని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్కు చెందిన ప్రజాప్రతినిధులు నామ నాగేశ్వరరావు, గంగుల కమలాకర్, గాయత్రి రవి, మల్లారెడ్డిలపై దాడులు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్నికల కమిషన్తో పాటు ప్రజా సంక్షేమం, ప్రజాస్వామ్యాన్ని బిజెపి అడుగడుగునా విస్మరించి ఖూనీ చేస్తుందన్నారు. లలిత్మోడీ, విజయ్ మాల్యలపై చర్యలు తీసుకోకుండా తాత్సర్యం చేస్తుందన్నారు.

మరో పక్క కార్పొరేట్ శక్తులుగా విరాజిల్లుతున్న ఆదానీ, అంబానీలు ఆస్తులను పైపైకి పెంచేందుకు బిజెపి ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. దీంతో ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రమాదం పొంచి ఉందని కూనంనేని ఆందోళన వ్యక్తం చేశారు. బిజెపి అడుగడుగునా రెండు నాల్కలా ధోరణిని అవలంభిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తుందన్నారు. కవితపై సిబిఐ విచారణను లైవ్లో చేపట్టి విచారణను బహిరంగ పర్చాలన్నారు.

**అయితంకు నివాళులర్పించిన కూనంనేని**

**ఖమ్మం సిటీ:** స్వాతంత్ర్య సమరయోధులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అయితం వెంకటేశ్వర్లు దశ దిన కర్మ ఆదివారం ఖమ్మంలో జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు హాజరై తొలుత ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మృతిపట్ల సంతాపం, కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో తెలంగాణ రైతు సంఘంజిల్లా అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసి దొండపాటి రమేష్ తదితరులు ఉన్నారు.

# అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు

(మొదటి పేజీ తరువాయి)
కార్డులు మంజూరు చేయడం జరిగిందని వివరించారు. ప్రయాణానికి అనువుగా ఉచిత బస్పాసులు అందజేస్తుందని తెలిపారు. జర్నలిస్టులు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి



మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో ఉందని తెలిపారు. అయినప్పటికీ వారికి కఇంటి జాగా కనీస సమస్యలు పరిష్కరించలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఎస్పీ పాలేరు ఇంచార్జ్ అల్లిక వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమంలో తమ వంతు కృషి చేస్తామని అన్నారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు ప్రముఖ న్యాయవాది మద్ది శ్రీనివాసరెడ్డి, డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, ఎంపీపీ బానోత్ శ్రీనివాస్, ఆత్మ చైర్మన్ బాలకృష్ణ రెడ్డి,



ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం మండల పార్టీ అధ్యక్షుడు బెల్లం వేణు, బోడా మంగీలాల్, వేముల వీరయ్య, ఆసిఫ్ పాషా, తదితరులు పాల్గొన్నారు. అనంతరం పాలేరు డివిజన్ ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియా నూతన కమిటీలను ఎన్నుకున్నారు ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులుగా అచ్యుత రామారావు, హనుమంతరావు, ప్రింట్ మీడియా అధ్యక్షుడుగా కర్ణ, ప్రధాన కార్యదర్శిగా ఉపేందర్ ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు చిర్ర రవి, విజేత, ప్రశాంత్ రెడ్డి, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

**పాలేరు నియోజకవర్గం టీజేఎఫ్ నూతన కమిటీ**

పాలేరు డివిజన్ నూతన కమిటీ అధ్యక్షుడిగా యన్. డి. కర్ణ (వి6. వెలుగు), ప్రధానకార్యదర్శిగా నంద్యాల ఉపేందర్(ఆంధ్రజ్యోతి),ఉపాధ్యక్షులుగ సీహెచ్ వెంకటేశ్వర్లు( సాక్షి) రూరల్ మండలం, 2)నర్సింహారావు (ఆంధ్రజ్యోతి) కూసుమంచి. 3)వీరస్వామి (సాక్షి) ముదిగొండ. 4)నాగరాజు (దిశ) తిరుమలాయపాలెం.

**సహాయ కార్యదర్శులుగా.**

1)సుందర్ (ఆంధ్రజ్యోతి) తిరుమలాయపాలెం, 2)హనుమంత్ రెడ్డి (సాక్షి) కూసుమంచి, 3)యన్. వెంకట రమణ. (వెలుగు) ముదిగొండ, 4)ఎ. సైదులు. (నినాదం), కోశాధికారి గా, )గురుమూర్తి (వెలుగు) రూరల్, 2)సంతోష్... కూసుమంచి. ఈ. సి. మెంబర్లు గా 1)రాము (వెలుగు) కూసుమంచి, 2)యస్. సత్యం (సాక్షి) తిరుమలాయపాలెం, 3)బైరం ప్రసాదరావు. (ఫ్రీలాన్స్) నేలకొండపల్లి, 4)సల్వాది. వేణు. కూసుమంచి, 5)బోడపట్ల. సతీష్, తిరుమలాయపాలెం, 6)వెంకటేశ్వర్లు. (జనం సాక్షి) నేలకొండపల్లి, 7)ఉప్పు కోటి. (ఆంధ్రప్రభ) ముదిగొండ, 8)జనార్ధన్.. కూసుమంచి. 9)తుపాకుల. వెంకన్న. (కెరటం) 10)సైదులు. (క్యాప్టన్) కూసుమంచి లను ఎన్నుకున్నారు. అలాగే

**జిల్లా కమిటీ కోసం కోఆప్షన్ సభ్యులగా**

నియోజకవర్గం నుండి జిల్లా కమిటీ పలువుర్ని ఎంపిక చేశారు. 1)కె. హరీష్ బాబు (ఆంధ్రజ్యోతి). నేలకొండపల్లి, 2)సత్యనారాయణ (నమస్తే తెలంగాణ) తిరుమలాయపాలెం, 3)నర్సింహారావు (%ఒ%9) నేలకొండపల్లి, ను ఎన్నుకోవడం జరిగింది.


విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
అతితక్కువ కాలంలో సంచలన కథనాలతో
నిఖార్సైన వార్తలతో ఏపార్టీకి, ప్రభుత్వాని కొమ్ముకాయకుడా
ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న
విజయం దిన పత్రికలో పనిచేసేందుకు
మండల, నియోజక వర్గ స్థాయిలో సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల
కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత,
ఓర్పు నేర్పు కలిగి, అవినీతి అక్రమాలకు దూరంగా ఉండాలి.
యాడ్స్ టార్గెట్ లేవు.. యాడ్స్ ఇచ్చేవారికి అత్యధిక కమీషన్.
అసక్తి గల వారు సంప్రదించగలరు.
hanumananjaiah@gmail.com
సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం
ఖాళీల వివరాలు :
ఖమ్మం టౌన్, ఖమ్మం రూరల్, ఖమ్మం క్రైమ్,
ఖమ్మం వ్యవసాయం, క్రీడల విభాగం
నేలకొండపల్లి, రఘునాధపాలెం,
కొణిజర్ల, మధిర, చింతకాని,
బోనకల్, ముదిగొండ,
ఎర్రుపాలెం, సత్తుపల్లి, పెనుబల్లి,
వేంసూర్, వైరా, జూలూరుపాడు,
ఆర్సీఇన్‌చార్జ్‌లు: వైరా, పాలేరు, ఖమ్మం, మధిర.
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565.



విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల
కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు,
నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక
ఆహ్వానం పలుకుతోంది. భద్రాద్రి- కొత్తగూడెం జిల్లాలో
పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు
అసక్తి గల వారు సంప్రదించగలరు.
ఖాళీల వివరాలు
కొత్తగూడెం టౌన్, కొత్తగూడెం రూరల్, లక్ష్మీదేవిపల్లి,
జూలూరుపాడు, సుజాతనగర్, అన్నపురెడ్డిపల్లి, ములకలపల్లి,
పాల్వంచ టౌన్, పాల్వంచ రూరల్, దమ్మపేట,
భద్రాచలం టౌన్, భద్రాచలం రూరల్,
దుమ్ముగూడెం, చర్ల, పినపాక, కరకగూడెం,
ఆళ్లపల్లి, గుండాల, ఇల్లందు టౌన్, ఇల్లందు రూరల్,
నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు:
కొత్తగూడెం, భద్రాచలం, ఇల్లందు
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565, 9010423030.

vijayam_daily vijayam_telugu vijayam_news విజయం

# కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు దొందుదొందే

- సీబీఐ దాడుల పేరుతో డ్రామాలాడుతున్నారు
- తెలంగాణలో రాబోయేది తెలుగుదేశం పరిపాలనే
- ఈనెల 21న ఖమ్మం జిల్లాకు చంద్రబాబు
- బహిరంగ సభను జయప్రదం చేస్తాం
- విలేకర్ల సమావేశంలో పోలిటిబ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి




**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్):** కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు దొందూ దొందేనని, ఆ రెండు పార్టీలు రాత్రి మాట్లాడుకుని, ఉదయాన్నే యాక్షన్ ప్లాన్ తయారు చేసి రంగంలోకి దిగుతారని, అమాయక తెలంగాణ



నిలువున మోసం చేస్తున్నారని పొలిటిబ్యూర్ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి ఆరోపించారు. త్వరలో మాజీ సీఎం చంద్రబాబు ఖమ్మం జిల్లా పర్యటనకు వస్తున్న సందర్భంలో ఖమ్మం జిల్లా పర్యటనకు వచ్చిన రావుల చంద్రశేఖర్ రెడ్డి జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ సర్కార్, కేంద్రంలో మోడీ బీజేపీ సర్కార్ ఉండే విధంగా ముందుస్తుగానే బీజేపీ, టీఆర్ఎస్ నాయకులు ఒప్పందం కుదుర్చుకున్నారని అన్నారు. అందులో భాగంగానే వాళ్లపై వీళ్లు, వీళ్లపై వాళ్లు తిట్టుకుంటూ అమాయక ప్రజల మధ్య తిట్లపురాణం రాజకీయ రోతను పుట్టిస్తున్నారని ఆరోపించారు. బంగారు తెలంగాణే లక్ష్యమంటూ ప్రభుత్వంలోకి వచ్చిన సీఎం కేసీఆర్ బంగారం కాదు కదా..? ఇత్తడి తెలంగాణను కూడా తయారు చేయడంలేదని ఆరోపించారు. తెలంగాణ ప్రజల సమస్యలను పట్టించు కునే నాథుడే కరువైయ్యాయారని ఆరోపించారు. రెండు పార్టీలు కలిసి తెలంగాణ రాష్ట్రంలో డ్రామాలు ఆడుతున్నారని ఆరోపించారు. ఈడీ, ఐటీ, సీబీఐ విచారణల పేరుతో రాజకీయ డ్రామాలకు తెరలేపారని ఆరోపించారు. ఆ రెండు పార్టీలు ముమ్మాటికి ఒక్కటేనని అన్నారు. అలాగే ముఖ్యంగా మాజీ సీఎం చంద్రబాబు నాయుడు ఈనెల 21న ఖమ్మం జిల్లాకు వస్తున్నారని, ఆయన పర్యటన నిమిత్తం బారీ బహిరంగా సభను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ బహిరంగ సభకు భారీగా జన సమీకరణ చేస్తున్నామని, అందులో భాగంగానే మండలానికో ఇన్ చార్జ లను నియమిస్తున్నట్లు తెలిపారు. లక్షలకొద్ది జనం తరలివచ్చే విధంగా ప్రయత్నం చేస్తున్నామని, జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున భారీ ప్రధర్శన చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఖమ్మం పార్లమెంటు జనరల్ బాడీ సమావేశం జిల్లా పార్టీ కార్యాలయంలో కూరపాటి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పోలిటి బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ శాసన సభ్యురాలు కాట్రగడ్డ ప్రసూన, డాక్టర్ వాసిరెడ్డి రామానాదం, బండి పుల్లయ్య జాతియ అధికార ప్రతినిధి తిరునగరి జోష్ణ తెలుగు రైతు అధ్యక్షులు కాపా కృష్ణ మోహన్ రావు ప్రధాన కార్యదర్శులు జివిజి నాయుడు, ఆరిఫ్, పార్లమెంట్ అధ్యక్షులు నెల్లూరు దుర్గాప్రసాద్, కొండపల్లి రామచంద్ర రావు, ఏఎస్ హరి కృష్ణ, పార్లమెంట్ ప్రధాన కార్య గుత్తా సీతయ్య, కేతినేని హరీష్, కనగాల సాంబశివరావు, అశ్వరావు పేట ఇంచార్జ్ కట్రం స్వామిదొర, అనంతరెడ్డి, మాధవి లత, ఎంపీపీ ఆరం వరలక్ష్మి, భూక్య సునీత, సునీత, అరుణ్ కుమార్ నగర అధ్యక్షుడు వద్దే%శీ% విజయ్, సూర్యదేవర లత, సానబోయిన శ్రీనివాస్ గౌడ్ జరపల శ్రీనివాస్, చేతుల నాగేశ్వరావు రాయపూడి శేఖర్ కొండపాల కరుణాకర్ వడ్లమూడి పూర్ణచంద్రరావు, చలసాని ఝాన్సీ రాణి, మందపల్లి రజిని, పోటు సరస్వతి, మేకల సత్యవతి, తాడిశెట్టి స్వాతి, ఆత్మకూరు స్వప్న, చుండూరి రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపితో ప్రజాస్వామ్యానికి ముప్పు

- 14న కలెక్టరేట్, రెవెన్యూ కార్యాలయాల ఎదుట ధర్నాలను జయప్రదం చేయండి
- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్

**(ఖమ్మంరూరల్-విజయంన్యూస్):** బిజెపితో ప్రజాస్వామ్యానికి పెను ముప్పు పొంచి ఉందని లౌకికశక్తులన్నీ ఏకమై నిలువరించాల్సిన బాధ్యత ఉందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ అన్నారు. ఆదివారం ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్డు లోని సిపిఐ పార్టీ కార్యాలయంలో రూరల్ మండల కౌన్సిల్ సమావేశాన్ని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పగిళ్ల వీరభద్రం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎనిమిదేళ్ల బిజెపి పాలనలో అవినీతి అధికార దుర్వినియోగం తప్ప దేశానికి ఒరిగిందేమీ లేదన్నారు. పేదలు మరింత పేదలుగా బక్క చిక్కి పోతుంటే కుబేరులు అపర కుబేరులుగా అవతరిస్తున్నారన్నారు. నిత్యవసర వస్తువుల ధరలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని కార్మికులు పోరాడి సాధించుకున్న పలు సంక్షేమ చట్టాలను పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చారని ధ్వజమెత్తారు. ఎన్నికలలో ఇచ్చిన అనేక వాగ్దానాలు నేటికీ కార్యరూపం దాల్చలేదన్నారు. వీటన్నిటికీ బీజేపీ పార్టీలో పెరిగిపోయిన నియంతృత్వ ధోరణి కారణం అన్నారు. నీళ్లు నిధులు నియామకాలు అంటూ అధికారంలోకి వచ్చిన తెరాస ప్రభుత్వం కూడా ప్రజలను మోసం చేసిందన్నారు. సమగ్ర సర్వేలో 20 లక్షల కుటుంబాలకు ఇల్లు లేవని తేలినప్పటికీ ఇండ్లను నిర్మించి ఇవ్వలేకపోయిందన్నారు. అట్టహాసంగా ప్రారంభించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పథకం అసంపూర్తిగానే మిగిలిపోయింది అన్నారు. పేదలు బతుకు బారమైనప్పటికీ కడుపు కాల్చుకుని కూలి పనులు చేసుకుంటూ ఆ డబ్బులతో కిరాయి ఇండ్లలో నివాసం ఉంటున్నారన్నారు. దశాబ్దాలుగా పోడు కొట్టి సాగు చేసుకుంటున్న గిరిజనులు, పేదలపై ఫారెస్ట్ అధికారులు దాడులు నేటికీ కొనసాగుతూ ఉండటం బాధాకరం అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, పోడు భూముల పట్టాలు, రేషన్ కార్డులు ప్రజా సమస్యలను పరిష్కారం చేయాలన్నారు. వీటిపై భారత కమ్యూనిస్టు పార్టీ పిలుపుమేరకు ఖమ్మం కలెక్టరేట్ తో పాటు మండల రెవెన్యూ



కార్యాలయాల ఎదుట 14న ధర్నాలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సిపిఐ పార్టీ కార్యకర్తలు నాయకులు సానుభూతిపరులు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహమ్మద్ మౌలానా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మెడకంటిం చిన్న వెంకట్ రెడ్డి , అజ్మీర రామ్మూర్తి నాయక్, జిల్లా సమితి సభ్యులు యడ్లపల్లి శంకరయ్య, బానోతు రాంకోటి, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్ , తదితరులు పాల్గొన్నారు.




## కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని

# భ్రష్టు పట్టించిండు

### బీఆర్ఎస్ అట్రా ఫ్లాఫ్ షో

- కేంద్రం నుంచి రూ.25 కోట్లను తీసుకొచ్చిన రాష్ట్రం విద్యా,వైద్య రంగాన్ని విస్మరించింది
- విలేకర్ల సమావేశంలో మాజీ మంత్రి, బీజేపీ రాష్ట్ర నాయకుడు రవీందర్ నాయక్

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ఎంతో మంది త్యాగాలు చేసి, ఎంతో మంది బలిదానాలు చేసుకుని తెలంగాణను కేసీఆర్ భ్రష్టు పట్టించారని మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ మంత్రి రవీందర్ నాయక్ ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలోఆయన మాట్లాడుతూ 25 కోట్ల రూపాయల బడ్జెట్ ను తీసుకొచ్చినా విద్యా, వైద్యం రంగంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రైతుబంధు, పెంషన్ లు, రైతు బీమా, షాది ముబారక్ 12 శాతం మాత్రమే ఇచ్చారని తెలిపారు. నయుమ్ భూములతో అనేక ఎకరాలు భూములను కొల్లకోటి పెద్ద పెద్ద ఫేమౌస్‌లు కట్టుకొని కుటుంబ పాలన కొనసాగిస్తున్నడని ఆగ్రహం వ్యక్తం చేశారు. లిక్కర్ స్కాంలో ఇరుక్కున్న తన కూతురు కవితను రక్షించుకోవడం కోసం అనేక సమీక్షలు చేస్తున్నాడని తప్పు చేసినా వారు ఎవరు తప్పించుకోలేరని అన్నారు. దేశంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి చూసి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో తెలంగాణ లో బిజెపి విజయకేతనం వేస్తుందని అన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, నున్నా రవి, శ్యామ్ రాథోడ్, విజయారెడ్డి, రవిరాథోడ్ బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# ఎర్రబోడు గ్రామానికి మౌలిక వసతులు కల్పించాలి

- ఆదిలాబాద్ ఎంపీ సోయం బాబురావు...

**చంద్రుగొండ డిసెంబర్ 10(విజయంన్యూస్):** మండల పరిధిలోని బెండాలపాడు గ్రామపంచాయతీ శివారు ఎర్రబోడు గ్రామాన్ని ఆదివారం అదిలాబాద్ ఎంపీ సోయం బాబూరావు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రేంజర్ శ్రీనివాసరావు హత్యను ఖండిస్తూ, ఇద్దరు చేసిన తప్పుకు గ్రామాన్ని బహిష్కరించడం గ్రామసభ తీర్మానం చేయడం సరికాదని, అందుకు హైకోర్టు న్యాయబద్ధమైన తీర్పు ఇచ్చిందని, రాజ్యాంగంలో ఆర్టికల్ 342, 5వ షెడ్యూల్ ప్రకారం భారతదేశంలో ఆదివాసీలు ఎక్కడైనా జీవించిన వారిని ఆదివాసీలుగా పరిగణిస్తారన్నారు. ఎర్రబోడు గ్రామానికి అంగన్వాడి కేంద్రం, ఆరోగ్య కేంద్రం, విద్యుత్, రోడ్డు సౌకర్యం, మంచినీరు, మౌలికవసతులు రాష్ట్ర ప్రభుత్వం కల్పించాలని,



ఇక్కడ పోడు వ్యవసాయం చేసుకుంటున్నా ఆదివాసీలకు పోడు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎర్రబోడు గ్రామానికి చెందిన 8వ తరగతి చదివి మానివేసిన రవ్వ వెంకటరావును విద్యా వాలంటరీగా పని చేయి నేను నెలకు జీతం ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మాజీ ఎమ్మెల్యే కుంజా సత్యవతి, 9 తెగల ఆదివాసీల రాష్ట్ర సమన్వయకర్త చుంచు రామకృష్ణ, ఆదివాసి ఉద్యోగ సంఘాల బాధ్యులు పొడియం బాలరాజు, పెండకట్ల కృష్ణయ్య, బొగ్గం రామ నాథం, తోలెం వెంకటేశ్వర్లు, ఆధార్ సొసైటీ రాష్ట్ర కార్యదర్శి మెట్ల పాపయ్య, ఆదివాసి సంఘాల నాయకులు, మల్లం కృష్ణయ్య, కుర్సం సీతారాములు, ధారబోయిన రమేష్, తెల్లం నరసింహారావు, బొర్రా సురేష్, కాకా మహేష్, తదితరులు పాల్గొన్నారు.




## చెరుకూరి వారి తోటలో
# గ్రేట్ ఆత్మీయ సమ్మేళనం

**(ఖమ్మం-విజయం న్యూస్):** ఖమ్మం నగరంలోని చెరుకూరి వారి మామిడి తోటలో ఆదివారం గవర్నమెంట్ రెడ్డి ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (గ్రేట్) ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. తొలుత జ్యోతి ప్రజ్వలన తో కార్యక్రమం ప్రారంభం కాగా ప్రతిభ కనబరిచిన పేద విద్యార్థుల ఉన్నత విద్యకు ప్రోత్సాహం కింద 16 లక్షల రూపాయలను వారికి అందజేశారు. వివిధ దాతల ద్వారా అర్హత గల పేద విద్యార్థులకు మరో 10 లక్షల రూపాయలను అందజేశారు. అనంతరం గ్రేట్ కోర్ టీం సభ్యులు, కుటుంబ సభ్యుల పరిచయ కార్యక్రమం నిర్వహించారు. 2015 నుండి ఇప్పటివరకు రిటైర్ అయిన ఉద్యోగులందరినీ ఘనంగా సన్మానించి, సత్కరించారు. తదనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు తలబెట్టారు. ఆటలు పోటీలు నిర్వహించి, ఈ బహుమతులను పంపిణీ చేశారు.




ఈ సందర్భంగా బతుకమ్మ కోలాటం లో మహిళలు చేసిన విన్యాసం పలువురిని ఆకర్షించింది. గ్రేట్ సంస్థ ప్రారంభకులు యాచవరకు శ్రీకాంత్ రెడ్డి సంస్థ అభివృద్ధికి తోడ్పడుతున్న గ్రేట్ సభ్యులను అభినందించారు. గ్రేట్ కార్యక్రమంలో అపెక్స్ ఆసుపత్రి ఎండి కే. కిషోర్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా హెల్త్ క్యాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టమాటా కాయ అన్ని కర్రీలో కలిసినట్టుగా రెడ్డి కులస్తులు కులమతలకు అతీతంగా అందరితో స్నేహభావంతో సామ్యంగా కలిసిమెలిసి ఐకమత్యంగా ఉంటారని తెలిపారు . ఈ కార్యక్రమంలో రామ సహాయం అజిత్ కుమార్ రెడ్డి, గుర్రాల బలరాం రెడ్డి, పెసర ప్రభాకర్ రెడ్డి , గాదే మాధవరెడ్డి, తిప్పి రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, వెంకటరామరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రజెండాతో నివాళులర్పిస్తున్న
# "న్యూడెమోక్రసీ నాయకులు"

**తిరుమలాయపాలెం, డిసెంబర్ 11 (విజయం న్యూస్):** తిరుమలయపాలెం మండలం తిప్పారెడ్డి గూడెం గ్రామంలో ఈరోజు తెల్లవారుజామున అనారోగ్యంతో బాధపడుతూ అయితరాజు వెంకటమ్మ మరణించారు ఆమె మరణ వార్త తెలుసుకున్న సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ భౌతికాయాన్ని సందర్శించి ఎర్రజెండాతో నివాళులర్పించారు
ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ కామ్రేడ్ వెంకటమ్మ అనేక పోరాటాలలో ప్రత్యక్షంగా పాల్గొని ఉద్యమానికి సహకరించే ఆవిడ అని నాడు జరిగిన భూస్వామ్య వ్యతిరేక పోరాటం, సారా ఉద్యమానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ఉద్యమానికి పూర్తిగా సహకరించేదని, గ్రామంలో జరిగిన కూలీ రెట్ల



పెంచుకునే కార్యక్రమంలో పాల్గొన్నారు. న్యూడెమోక్రసీ పార్టీ బలోపేతం కోసం కుటుంబం మొత్తం పార్టీకే సేవ చేసే వారిని ఆ క్రమంలోనే వారి కుమారుడు ఐతరాజు యాకయ్య కూడా ఉద్యమంలో పనిచేస్తూ మరణించాడని చరిత్ర కలిగిన ఎర్రజెండా పార్టీలో పని చేయడం తాను చనిపోయే వారికి కూడా దృఢ నిశ్చయంతో పార్టీ సానుభూతిపరురాలుగా ఉండటం జరిగిందని సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్, డివిజన్ నాయకులు అచ్చా ఉప్పలయ్య, పోలేపొంగు నాగయ్య,నర్సయ్య, వీరన్న,శ్రీను, కొమ్ము రాములు, గుంటీ కన్నయ్య, తదితరులు నివాళులర్పించారు

# పోడు భూములు కోసం మరో పోరాటం తప్పదు

- ఆదివాసీలు ఎక్కడైనా జీవించే హక్కు ఉంది
- ఎంపీ సోయం బాబురావు



**ఏన్కూరు, డిసెంబర్ 11(విజయం న్యూస్):** తోడు భూముల హక్కుల కోసం మరో పోరాటం తప్పదని ఆదిలాబాద్ ఎంపీ సోయం బాబూరావు అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన ఏన్కూరులో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి, కొమరం భీం విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఎంపీ విలేకర్లతో మాట్లాడుతూ 5వ షెడ్యూల్ ప్రకారం ఆదివాసీలు ఎక్కడైనా జీవించే హక్కు ఉందని అన్నారు. ఆదివాసీలు ఉండవద్దనే హక్కు ఎవరికీ లేదన్నారు. ఆదివాసీల హక్కుల కోసం, పోడు భూములకు పట్టాల కోసం ఐక్యంగా ఉద్యమించాలన్నారు. చంద్రుగొండ మండలం బెండలపాడు ప్రాంతంలో అటవీ అధికారి హత్యను ఆయన ఖండించారు. ప్రభుత్వం పోడు భూముల సమస్యపై పరిష్కారం చూపించి ఉంటే ఈ సంఘటన జరిగి ఉండేది కాదన్నారు. ఇది ప్రభుత్వ హత్యగా భావించాలన్నారు. పట్టాల సమస్యపై కేంద్ర గిరిజనశాఖ మంత్రి దృష్టికి, నేషనల్ ట్రైబల్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్తానన్నారు. పార్లమెంట్లో కూడా ప్రస్తావిస్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సర్వేల పేరుతో కాలయాపన చేస్తుందన్నారు. పోడు భూముల పట్టాల కోసం రాష్ట్రవ్యాప్తంగా మూడున్నర లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని అన్నారు. సర్వేల పేరుతో గిరిజనులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. పోడు భూములకు పట్టాలిచ్చేంత వరకు తమ పోరాటం ఆగదని ఎంపీ అన్నారు. ఆదివాసీ హక్కుల సమితి పోరాటం ఉద్యమాన్ని ఉదృతం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ తెగల సమన్వయకర్త చుంచు రామకృష్ణ, పోడియం బాలరాజు, నాచారం సర్పంచ్ వర్సా రాంబాబు, ఆదివాసీ నాయకులు బండ వెంకులు, సున్నం నరసింహారావు, మాజీ ఎంపిపి ముక్తి వెంకటేశ్వర్లు, పూసం సుధీర్, బండ కృష్ణారావు, వాసం శ్రీకాంత్, బొల్లి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేగా నాలుగేళ్లు పూర్తి చేసుకున్న కందాళ

- అభినందనలు తెలిపిన పార్టీ నాయకులు

**(కూసుమంచి-విజయంన్యూస్):** పాలేరు శాసనసభ్యులుగా విజయవంతంగా నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకుని ఐదవ సంవత్సరంలోకి అడుగుతున్న శుభసందర్భంగా కూసుమంచి మండల టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో క్యాంప్ కార్యాలయంలో వేడుకలు నిర్వహించడం



జరిగింది. ఈ సందర్భంగా పాలేరు శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే పాలేరు అసెంబ్లీ నుండి ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించి నాలుగేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా తిరుమలాయపాలేం మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు చావా శివ రామకృష్ణ, ఖమ్మం పట్టణంలో ఏర్పాటు చేసిన



వేడుకలో పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి కేక్ కట్ చేసి,కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు

### కొండబాల కోటేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కందాళ...

రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు సతీమణి రాజేశ్వరి ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న పాలేరు శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి ఆదివారం వైరా మండలం కొండకొడిమ గ్రామంలో వారి స్వగృహంలో రాజేశ్వరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి,వారి కుటుంబాన్ని పరామర్శించి,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# చెరుకూరి వారి తోటలో గ్రేట్ ఆత్మీయ సమ్మేళనం

**(ఖమ్మం-విజయం న్యూస్):** ఖమ్మం నగరంలోని చెరుకూరి వారి మామిడితోటలో ఆదివారం గవర్నమెంట్ రెడ్డి ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (గ్రేట్) ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. తొలుత జ్యోతి ప్రజ్వలన తో కార్యక్రమం ప్రారంభం కాగా ప్రతిభ కనబరిచిన పేద విద్యార్థుల ఉన్నత విద్యకు ప్రోత్సాహం కింద 16 లక్షల రూపాయలను వారికి అందజేశారు.






వివిధ దాతల ద్వారా అర్హత గల పేద విద్యార్థులకు మరో 10 లక్షల రూపాయలను అందజేశారు. అనంతరం గ్రేట్ కోర్ టీం సభ్యులు, కుటుంబ సభ్యుల పరిచయ కార్యక్రమం నిర్వ హించారు. 2015 నుండి ఇప్పటివరకు రిటైర్ అయిన ఉద్యోగులందరినీ ఘనంగా సన్మానించి, సత్కరించారు. తదనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు తలబెట్టారు. ఆటలు పోటీలు నిర్వహించి, ఈ బహుమతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బతుకమ్మ కోలాటం లో మహిళలు చేసిన విన్యాసం పలువురిని ఆకర్షించింది. గ్రేట్ సంస్థ ప్రారంభకులు యాచవరకు శ్రీకాంత్ రెడ్డి సంస్థ అభివృద్ధికి తోడ్పడుతున్న గ్రేట్ సభ్యులను అభినందించారు. గ్రేట్ కార్యక్రమంలో అపెక్స్ ఆసుపత్రి ఎండి కే. కిషోర్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా హెల్త్ క్యాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టమాటా కాయ అన్ని కర్రీలో కలిసినట్టుగా రెడ్డి కులస్తులు కులమతలకు అతీతంగా అందరితో స్నేహభావంతో సామ్యంగా కలిసిమెలిసి ఐకమత్యంగా ఉంటారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రామ సహాయం అజిత్ కుమార్ రెడ్డి, గుర్రాల బలరాం రెడ్డి, పెసర ప్రభాకర్ రెడ్డి, గాదే మాధవరెడ్డి, తిప్పి రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, వెంకటరామరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# టీజేఎఫ్ జిల్లా మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

**ఏన్కూరు, డిసెంబర్ 11(విజయం న్యూస్):** టీయూడబ్ల్యూజే జిల్లా మహాసభ పోస్టర్లను టీజేఎఫ్ వైరా డివిజన్ బాధ్యులు ఆవిష్కరించారు. ఆదివారం నియోజక వర్గ పరిధిలోని ఏన్కూరు మండల కేంద్రంలో టీజేఎఫ్ యూనియన్ జిల్లా మహాసభ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ బాధ్యులు మహాసభ పోస్టర్లను ఆవిష్కరించి స్థానిక జర్నలిస్టులకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఈనెల 18న నిర్వహించ తలపెట్టిన జిల్లా మహాసభను ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని జర్నలిస్టులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైరా డివిజన్ అధ్యక్షులు సూతకాని ప్రేమ్ చంద్, ఉపాధ్యక్షులు మేరుగు కృష్ణ, బండి శంకర్, కోశాధికారి అక్కిశెట్టి రవితేజ, టెంజ్యు అధ్యక్షులు కంభంపాటి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు చింతల వసంతరావు, ప్రధాన కార్యదర్శి సత్తెనపల్లి లక్ష్మణాచారి, సహాయ కార్యదర్శి ఎస్.నరసింహారావు, కోశాధికారి నెమలికొండ గోవిందాచారి, చింతనబోయిన నరసింహారావు, ఎక్కిరాల వంశీకృష్ణ, బానోత్ గోపికృష్ణ, పమ్మి రాజు, పగడాల నాగేశ్వరరావు, భయ్యా నాగేశ్వరరావు, అదేర్ల శంకర్ రావు, కందుల ప్రసాద్, ధరావత్ కళ్యాణ్, భూక్య భాషా తదితరులు పాల్గొన్నారు.

# "టీ జే ఫ్ డివిజన్ కమిటీ మహాసభ"

## నియోజకవర్గం,మండలం కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**తిరుమలాయపాలెం, డిసెంబర్ 11 (విజయం న్యూస్):** తిరుమలాయపాలెం ఆదివారం కూసుమంచి స్థానిక ఫంక్షన్ హాల్లో టీజేఎఫ్ డివిజన్ మహాసభ నిర్వహించినారు ఈ సందర్భంగా మండలంలో పనిచేస్తున్న సీనియర్ జర్నలిస్టులైన సత్యనారాయణ, సుందర్, సత్యం లను జిల్లా కమిటీ శాలువాలు కప్పి బొకేలు అందించి ఘనంగా సన్మానించినారు ఈ సభలో పాలేరు డివిజన్ కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం పాలేరు మహాసభకు పాలేరు శాసన సభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలేకరులకు ఇండ్ల స్థలాలు ఇస్తామని అలాగే వారి న్యాయమైన కోరికలను తీరుస్తామని హామీ ఇచ్చారు అనంతరం టి.జే. ఎఫ్.డివిజన్ కమిటీని



ఎన్నుకున్నారు ఈ కమిటీలో తిరుమలాయపాలెం మండలం నుంచి నలుగురికి అవకాశం దక్కింది జిల్లా కమిటీ సభ్యుడుగా సీనియర్ రిపోర్టర్ (నమస్తే తెలంగాణ) పసలాది సత్యనారాయణ , డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులుగా (ఆంధ్రజోతి) విలేకరి ఉబ్బాని సుందర్ (సాక్షి) విలేకరి సిరసవాడ సత్యం (దిశ) విలేకరి పోలేపొంగు నాగరాజు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సమావేశానికి తిరుమలాయపాలెం మండల రిపోర్టర్లు గాదరి బాబు, కామల్ల వీరయ్య, నాగరాజు, కూరపాటి విజయ్, నాగరాజు, (వార్త) రమేష్ ,సతీష్ ,తదితరులు హాజరైనారు.

# పాలనలో నాలుగేళ్లు పూర్తి "కందాల ఉపేందర్ రెడ్డి"

**తిరుమలాయపాలెం, డిసెంబర్ 11 (విజయం న్యూస్):** తిరుమలాయ పాలెం ఆదివారం పాలేరు శాసనసభ్యులుగా కందాల ఉపేందర్ రెడ్డి నాలుగేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా తిరుమలాయపాలెం మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు చావా శివరామకృష్ణ ఖమ్మం పట్టణంలో ఏర్పాటుచేసిన వేడుకల్లో పాలేరు శాసనసభ్యులు కందాల పాల్గొన్నారు అనంతరం కేక్ కట్ చేసి కృతజ్ఞతలు తెలిపారు ఈ అభినందన కార్యక్రమంలో నాలుగు మండలాల ముఖ్య నాయకులు ఎంపీపీ బోడ మంగేలాల్, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, తిరుమలాయపాలెం టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బాషపోయిన వీరన్న, శ్రీనివాస్, బెల్లం వేణు, అభిమానులు పాల్గొన్నారు పాలేరు శాసనసభ్యులు మాట్లాడుతూ ఎన్నికల వరకే రాజకీయాలు తర్వాత అందరూ ఒకటేనని తన, మన అనే భేదం లేకుండా కులమత, పార్టీలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి ఉండాలని పాలేరు నియోజకవర్గ ప్రజలను కోరుకున్నారు.



### కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులుగా

# రెండవసారి ఎన్నికైన నల్లెల కుమారస్వామి

## హర్షం వ్యక్తం చేసిన తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

## తాడ్వాయి మండల అధ్యక్షులు జాలపు అనంత రెడ్డి

**తాడ్వాయి డిసెంబర్ 11( విజయం న్యూస్):** ఎఐసిసి నూతనంగా ప్రకటించిన టిపిసిసి పూర్తి స్థాయి కమిటీ మరియు డీసీసీ అధ్యక్షుల ప్రకటన లో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన నల్లెల కుమారస్వామి ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేసిన తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు..

ఈ సందర్భంగా తాడ్వాయి మండల అధ్యక్షులు జాలపు అనంత రెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి పేదల పెన్నది కుమారన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా నియమితులు కావడం సంతోషకరం అని కుమారన్న ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# ఉదయపు నడకతో సంపూర్ణ ఆరోగ్యం

- **పెవిలియన్ గ్రౌండ్ మొక్కల సంరక్షణకు 3 లక్షలతో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎంపీ నామా, మేయర్ నీరజ**

**ఖమ్మం, డిసెంబర్ 11(విజయం న్యూస్):** ఉదయకాలపు నడకతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని, మనం ఆరోగ్యంగా ఉంటే మన కుటుంబాలు సంతోషంగా ఉంటాయని ఎంపీ నామా నాగేశ్వరావు అన్నారు. ఆదివారం ఖమ్మం పెవిలియన్ గ్రైండ్ లోని పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ కమిటీ ఆధ్వర్యంలో మొక్కల సంరక్షణకు రూ. 3లక్షలతో ఏర్పాటు చేసిన పైపులైన్ ను నగర మేయర్ పూనకోలు నీరజ, కార్పొరేటర్లు బుడిగం శ్రీనివాస్, పాలెపు విజయలతో కలసి ఎంపీ నామా నాగేశ్వరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా నామా నాగేశ్వరావు మాట్లాడుతూ... ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు. నేడు సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నవారు కోటీశ్వర్లతో సమానమన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని అది నడక ద్వారా సాధ్యమన్నారు. పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ కమిటీ సభ్యులు వాకర్స్ కు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. అనంతరం నామా నాగేశ్వరావు షటిల్ బ్యాట్మెంటన్ కోర్టును ప్రారంభించి మేయర్ తో కలసి షటిల్ ఆడి ఆనందింపజేశారు.

పెవిలియన్ వాకర్స్ కమిటీ ఆధ్వర్యంలో టపాసులు పేల్చుతూ, బొకేలు, పూలు, శాలువాలతో నామా నాగేశ్వరావు, మేయర్ నీరజ, కార్పొరేటర్లు పాలెపు విజయ, బుడిగం శ్రీనివాస్ లను రోటరీ క్లబ్ సభ్యులతో కలసి ఘనంగా సన్మానించారు. అనంతరం వాకింగ్ ట్రాక్ వెడల్పు, వాష్ రూమ్స్ ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ కమిటీ అధ్యక్షులు బుడిగం శ్రీనివాస్, సభ్యులు కొండమీద వెంకట్, రాకం శ్యామ్ బాబు, దుర్గేస్, శంకర్, సుదర్శన్, దామోదర్ రెడ్డి, మంగ, నీరజ, రాణి, బుర్రి ఇందిరా, ముతయ్య , కోటయ్య, రోటరీ క్లబ్ సభ్యులు సాంబశివరావు, ఏకాంబర రావు, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జన్మదిన వేడుక సందర్భంగా వృద్ధాశ్రమంలో పాలు, పండ్లు పంపిణీ

**అశ్వాపురం, డిసెంబర్ 11, (విజయం న్యూస్):** అశ్వాపురం మండల కేంద్రంలోని మంచి కంటి నగర్ హరిఫా అండ్ రోషిని వృద్ధాశ్రమంలో పినపాక నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు గాదె కేశవరెడ్డి మనవడు దేవన్స్ శ్రీ సాయి రెడ్డి జన్మదిన సందర్భంగా ఆదివారం వృద్ధులకు పాలు, పండ్లు భోజనం ఏర్పాటు చేయడం జరిగింది . ఇలా వృద్ధులకు పాలు , పండ్లు పంపిణీ చేయడంలో చెప్పలేని ఆనందంగా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో గాదే కేశవ రెడ్డి కుటుంబ సభ్యులు అశ్విని లోకేష్ రెడ్డి, శ్వేత, దేవేందర్ రెడ్డి, రూప తదితరులు పాల్గొన్నారు.

